# ప్రతి రైతుకూ రుణమాఫీ



మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో టెస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 14: అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి రుణమాఫీ అందుతుందని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శనివారం ఆయన తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీసీసీబీ పరిధిలో రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి రుణాలు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా రుణమాఫీ కాని రైతుల యొక్క సరైన పత్రాలను ఇంటింటికీ తిరిగి సేకరిస్తున్నామని, త్వరలోనే అర్హులైన ప్రతి రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ మేరకు శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి రుణమాఫీ అందని, రైతుల గురించి వివరించానని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి రైతులకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

# విద్య భవిష్యత్తును నిర్ణయించాలి



పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 14: నాలుగేండ్ల డిగ్రీ విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేలా ఉండాలని లజులైన్ బయోటెక్ లిమిటెడ్ కోఫౌండర్, సీఈవో కందిమళ్ల ప్రసాద్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ సెక్రటరీ రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు ఇంతర రంగాల్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ చైర్మన్ అనంతుల హృదయ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.సాగర్, హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ టీచర్‌కు సత్కారం



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఆచార్య దేవోభవ పేరుతో నిర్వహించిన గురుపూజోత్సవంలో సత్కారం అందుకుంటున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మున్సిపాలిటీ పరిధి కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ టీచర్ నందోజు మురళి.

- పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 14:

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 14: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సీఐ అంజిరెడ్డి కథనం ప్రకారం.. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూర్ గ్రామానికి చెందిన కొండ దేవేందర్‌సాయి (19) అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో ఉంటున్నారు. నగరంలోని చైతన్యపురిలో ఉన్న ఓ బేకరీలో పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం బేకరీ నుంచి స్కూటీపై మజీద్‌పూర్‌కు బయలుదేరాడు. అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని మయూరి కాంటా దగ్గరకు రాగానే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న కంటైనర్ లారీ స్కూటీని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన దేవేందర్ సాయి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 14: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి సింగరాజు నర్సింహ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ రూ.3 వేలు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి రూ.3 వేలు అందజేశారు. అలాగే జూలపల్లి గ్రామానికి చెందిన మంద జంగయ్య మృతి చెందగా, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరుపున వెంకటేశ్ బాధిత కుటుంబానికి రూ.3 వేలు అందజేశారు. గట్టు ఇప్పలపల్లి గ్రామంలో కానుగుల నాగేశ్ శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించి, మూడు వేలు అందజేశారు. వీరితో పాటు బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, రాజు, నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, పరంధాములు, శ్రీశైలం, జగన్, రవి, విజయ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి, గోపాల్, గోవర్ధన్, నాగయ్య, జగదీశ్‌గౌడ్, మధు, జంగయ్య, ఆజీజ్, అనంతరాములు, చెన్నయ్య, కుమార్ ఉన్నారు.

# బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో ఓ షెడ్డును అద్దెకు తీసుకొని రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేయడంతో పాటు షెడ్‌లో నిల్వ చేసినట్లు సమాచారంతో కిందిస్థాయి అధికారులు తనిఖీలు చేయగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఓ లారీలో 25 టన్నుల రేషన్ బియ్యం నింపి ఇతర ప్రదేశాలకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. గోదాంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రాథమిక విచారణ చేయగా మహ్మద్ నవాజ్, చౌదరి అనే ఇద్దరు వ్యక్తులు ఇక్కడ నిల్వ చేసి ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. మహ్మద్ నవాజ్, చౌదరితో పాటు షెడ్డు అద్దెకు ఇచ్చిన ఇమ్రాన్‌లపై ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ సీఐ బాలరాజు తెలిపారు.

# మౌలిక వసతులు కల్పిస్తాం

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**
**రూ.11.96 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 14: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్, మన్నెగూడలో రూ.11.96 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసి ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.7కోట్లతో చేపట్టనున్న ట్రంక్ లైన్‌తో మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్మన్ హరిత, కౌన్సిలర్లు అయిలయ్య, మాధవి, ఉదయశ్రీ, హరిత, శ్రీలత, రవీందర్‌రెడ్డి, కీర్తన, కవిత, మంగమ్మ, అనురాధ, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి కృష్ణకుమారి, ఏఈ భిక్షపతి, నాయకులు వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదగిరి, బాలశివుడు, స్వామి గౌడ్, విజయానంద్‌రెడ్డి, రాగ్యానాయక్ పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



మంచాల, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శనివారం మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి పరిశీలించారు. ముందుగా ఎల్లమ్మతండాలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఆమె పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయకుడి నిమజ్జన కార్యక్రమాలను యువకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా మంచాలలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, సీఐ బాబ్యానాయక్, మాజీ ఎంపీపీ జయమ్మ, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం



ఆమనగల్లు, సెప్టెంబర్ 14: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవలు ప్రశంసనీయమని సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉప్పల రాములు ఆయన తండ్రి ఉప్పల జంగయ్య జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పీఆర్‌వో పాషా, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు యాదయ్య, కొండల్‌రెడ్డి, పాండురెడ్డి, వెంకటయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 14 : జీవితంమీద విరక్తి చెందిన ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన కప్పాటి మంజుల (48) నగరంలోని లంగర్‌హౌస్ మున్సిపాలిటీలో స్వీపర్‌గా పనిచేస్తోంది. రెండునెలల క్రితం మృతురాలి భర్త పున్నయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మృతురాలికి ముగ్గురు కుమారులున్నారు. పెద్ద కుమారుడు వినయ్‌కి ఆరుసంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మూడు రోజులుగా ఇంట్లో ఘర్షణలు జరుగటంతో...ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో శుక్రవారం దూకి ఆత్మహత్యకు పాల్పడిందని, మృతురాలి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉందని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా హిందీ దివస్ వేడుకలు



కడ్తాల్, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అనంతరం హిందీ భాష ప్రాముఖ్యతను టీచర్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు హిందీ భాష ప్రాముఖ్యతపై చార్ట్, పాటలు, ఉపన్యాసాలు, డ్యాన్స్, నాటికల రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో అభివృద్ధి కుంటుపడింది



బండ్లగూడ,సెప్టెంబర్ 14 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటు పడిందని బీజేపీ రాజేంద్రనగర్ నియోజక వర్గం ఇన్‌చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధాత్రి కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు నిరుడు శేఖర్ తన సొంత ఖర్చులతో గుంతలు పడిన చోట రెడిమిక్స్‌తో మరమ్మతులు చేపట్టారు. ఈ మేరకు తోకల శ్రీనివాస్‌రెడ్డి శనివారం నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ప్రజా ప్రతినిధులు పార్టీలు మారడంలో చూపుతున్న శ్రద్ధను అభివృద్ధిపై చూపడంలేదన్నారు. ప్రజల ఇబ్బందులు పటించుకోకుండా ఇదిగో అదిగో అని ప్ర జలను మభ్య పెడుతున్నరన్నారు. ధాత్రి కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు అన్నీ అస్తవ్యస్తంగా మారాయి. దీంతో స్థానికులు అనేక ఇబ్బందులకు గుర్యైయ్యారన్నారు. కాలనీ వాసులు ఎదుర్కొన్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. నిండు గర్భిణితో పాటు ఇద్దరు చిన్నారులు ప్రమాదాలకు గురైయనుట్లు స్థానికులు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని ఇప్పటికైనా కాలనీల రోడ్లను అభివృద్ధి చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నిరుడు శేఖర్, బీజేఎంసీ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, సెక్రటరీ నరేశ్ యాదవ్, పవన్‌సాయి, శివరాంరెడ్డి, భార్గవ్, ప్రణయ్, లక్షణ్, కిరణ్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



షాబాద్, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని సంకెపల్లిగూడ గ్రామంలో చేవెళ్ల పట్నం పీఎంఆర్ మెడికల్ దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 150 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందిపై దాడి.. కేసు

కొత్తూరు, సెప్టెంబర్ 14: ఓ కంపెనీలో సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసిన కేసులో ముగ్గురిపై కేసు నమోదైంది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ పరిధిలోని రాడికో కైతన్ పరిశ్రమలో శనివారం కొత్తూరుకు చెందిన దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాసులు, డ్రైవర్ లక్ష్మణ్ పరిశ్రమలోకి వెళ్లడానికి గేటు వద్దకు వెళ్లారు. అయితే పరిశ్రమలోకి వెళ్లేందుకు సెక్యూరిటీ సిబ్బంది అనుమతించలేదు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు వెళ్లనివ్వరని వాదనకు దిగి వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. అయితే బాధితులు భాస్కర్‌రావు, జైసింగ్ కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులు దేవేందర్‌యాదవ్, శ్రీనివాసులు, లక్ష్మణ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 14 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ గూండాలను తక్షణమే అరెస్ట్ చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేపై హత్యాయత్నం చేయడమంటే రాష్ట్రం ఎటుపోతుందని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహనిర్బంధంలో ఉంచి గూండాలతో దాడి చేయించడం అన్యాయమన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఎమ్మెల్యేలకు కూడా రక్షణలేకపోవడమేనా అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందుకే కౌశిక్‌రెడ్డిని టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా ఇంజినీర్స్ డే



డీఆర్డీవో డైరెక్టర్ రామకృష్ణకు జ్ఞాపికను అందజేస్తున్న కళాశాల హెచ్‌ఆర్ డైరెక్టర్ జయప్రద

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 14 : ప్రపంచం గర్వించదగిన ఇంజినీర్లలో డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒకరని డీఆర్‌డీవో డైరెక్టర్ ఎల్ రామకృష్ణ అన్నారు. మండలంలోని గుంతపల్లిలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని శనివారం ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మోక్షగుండం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రముఖ ఇంజినీర్‌గా దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు మోక్షగుండంను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ ఆర్ డైరెక్టర్ వై.జయప్రద, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అవంతి గ్రూప్ కళాశాలల ఇన్‌చార్జి బోసుబాబు, పీఆర్‌వో శ్రీనివాస్‌నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ నాయకులు, అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు, గౌరెల్లి మాజీ సర్పంచ్ తుడుము మల్లేశ్, నాయకులు సత్యనారాయణ, గ్యార ఆదిస్వామి తదితరులు శనివారం హరీశ్‌రావును కలిసి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ తీరును ఖండించారు.

- పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 14

# మహనీయుడు బూర్గుల రామకృష్ణారావు



బూర్గుల రామకృష్ణారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 14: హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు రామకృష్ణారావు అని కొనియాడారు. భూ సంస్కరణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని, హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, నాయకులు యాదయ్య, చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాబర్ ఖాన్, రఘు, బాల్‌రాజు, తిరుపతిరెడ్డి, ప్రకాశ్‌గౌడ్, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని కర్కల్‌పహడ్ గ్రామంలోనీ ఆర్టీసీ స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని పలు గ్రామాలకు చెందిన నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన నాయకులు, గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని నెలలుగా కర్కల్‌పహడ్‌లోని ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపడంలేదని... దీంతో చరికొండ, ముద్విన్, కర్కల్‌పహడ్, ఏక్వాయిపల్లి, మర్రిపల్లి వాసుదేవ్‌పూర్ గ్రామాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే వారు ఆమనగల్లు, కడ్తాల్ వద్ద దిగి, సొంత గ్రామాలకు చేరుకోవడానికి అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయానికి పాఠశాలలకు చేరుకోలేకపోతున్నారని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కల్వకుర్తి డిపో మేనేజర్‌తో మాట్లాడినట్లు నాయకులు పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కరుణాకర్‌గౌడ్, రఘుపతి, మోమిన్, పాండు, వెంకటేశ్, జగన్, శేషు ఉన్నారు.

# వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఆలయంలో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 14 : శ్రావణమాసం ముగింపు సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని దశావతార సమేత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి వెంకటాచార్యులు మాట్లాడుతూ స్వామివారికి అభిషేకం, హోమం, యజ్ఞం, సహస్రనామ అర్చన, తులసి అర్చన, అన్న సంతర్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషాద్రి, వేణుమాధవన్ పాల్గొన్నారు.

# రామేశ్వర క్షేత్రంలో గిరి ప్రదక్షిణ



కడ్తాల్, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలోని రామేశ్వర క్షేత్రంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామి వారిని పల్లకిలో ఉంచి గిరి ప్రదక్షిణ చేశారు. అదే విధంగా ఆలయంలో సభావట్ పద్మ-రమేశ్‌నాయక్ దంపతులు స్వామి వారికి అభిషేకాలు తదితర పూజలు చేసి హన్‌మాన్ చాలీసా పఠనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ వ్యవస్థాపకురాలు కోర్పోలు లీలమ్మ, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పారిశ్రామికవేత్త లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, నాయకులు సుధీర్‌రెడ్డి, బిక్కునాయక్, అనిల్‌యాదవ్, జగన్‌గౌడ్, కృష్ణయ్య, నర్సింహ, కృష్ణ, శ్రీను, రాజాగౌడ్, భరత్‌యాదవ్, వెంకటేశ్, జంగయ్య, రామకృష్ణ, పత్యా, జగన్, రాజేశ్, పాండు, శ్రీకాంత్‌రెడ్డి, రవి, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## రైస్ ఏటీఎం ద్వారా సేవలు అభినందనీయం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 14 : కరోనా సమయంలో రైస్ ఏటీఎంను స్థాపించి పేదలకు చేయూతనిచ్చిన సామాజిక కార్యకర్త దోసపాటి రాము సేవలు అభినందనీయమని జేసీఐ జాతీయ అధ్యక్షుడు జేఎఫ్ఎస్ రాకేష్ శర్మ కొనియాడారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్ కాలనీలోని రైస్ ఏటీఎంను జేసీఐ ఇండియా బృందం సభ్యులు సందర్శించారు. రైస్ ఏటీఎం ఫౌండర్, చైర్మన్ దోసపాటి రాముతో కలిసి పది కుటుంబాలకు కుట్టుమిషన్లు, తోపుడు బండ్ల సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కంకణి, జేసీ హరి కోయల్కర్, జడ్‌వీపీ జేసీ ఆయుష్ సరోగి, గౌతమ్‌కుమార్ జైన్, జడ్‌డీ మేనేజ్‌మెంట్ జడ్‌సీ జయంత్‌శెట్టి పాల్గొన్నారు.